అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

నాగోలు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించాలని సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల నరసింహ అధ్యక్షతన శుక్రవారం నాగోలు బండ్లగూడలోని గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ సమగ్రత ప్రజాస్వామ్యం పర్యవేక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని అనుసరిస్తున్న కార్మిక, కర్షక, విద్యార్థి, రైతు, యువజన వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో సింగరేణిలో కేంద్రం చేపట్టిన బొగ్గు గనుల వేలాన్ని రద్దుచేసి, సింగరేణి కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్గ సభ్యులు బాలమల్లేష, నాయకులు దశరథ, సాయిలుగౌడ్, దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, యూసుఫ్, ఏసురత్నం, కృష్ణమూర్తి, స్వామి, శంకర్, హరినాథరావు, రచ్చకిషన్, ఈశ్వర్, వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, ప్రమీల, గిరిజ పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి కృషి



హస్తినాపురంలో పర్యటిస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తానని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. శుక్రవారం హస్తినాపురం డివిజన్ పరిధి జిల్లా పరిషత్ రోడ్డులోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో కార్పొరేటర్ సుజాతానాయక్‌తో కలిసి ఆయన పర్యటిస్తూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు వస్తే వరద ముంపు సమస్య ఏర్పడుతుందని అలాంటి సమస్య లేకుండా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పనులు పూర్తి చేసేందుకు కాలనీలో ల్యాండ్ సమస్య ఉందని ఆ సమస్యనూ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ జకియా సుల్తానా, ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఏఈ కార్తిక్, హేమూనాయక్ , ఏసీపీ గజానంద్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా ట్రంక్‌లైన్ పనులను పూర్తిచేస్తాం



ట్రంక్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: ఎన్ని అవాంతరాలు ఎదురైన అధిగమించి ట్రంక్‌లైన్ పనులను పూర్తిచేస్తానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ పరిధిలో నిలిచిపోయిన ట్రంక్‌లైన్ పనులను శుక్రవారం ఆయన జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ ట్రంక్‌లైన్ పూర్తయితే సుమారు 15 కాలనీల డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామానికి చెందిన పట్టా స్థలం నుంచి ట్రంక్‌లైన్ వెళ్లాల్సి వస్తుండటంతో పట్టాదారులు అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. గత వారం రోజుల క్రితం సంబంధిత పట్టాదారులు, పెద్దఅంబర్‌పేట మున్సిపల్ వైస్ చైర్మన్‌తో మాట్లాడి పనులను సహకరించాలని కోరామన్నారు. కొంతమంది స్వలాభాలకు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి పనులు మానుకుని అభివృద్ధికి సహకరించాలన్నారు. జాతీయ రహదారి సరస్వతినగర్‌కాలనీ రోడ్డు వద్ద రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని తొలగించేందుకు ముస్లిం మత పెద్దలతో కార్పొరేటర్ చర్చించారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి



పోలీసు సిబ్బందిని సన్మానించిన అధికారులు

హయత్‌నగర్: పోలీసులు తమ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి అన్నారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పలువురు ఎస్ఐలు, సిబ్బంది బదిలీపై వెళ్లగా శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని దానిని జయించేందుకు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కుటుంబంతో పాటు సమాజ బాధ్యతలు సక్రమంగా నిర్వహించినప్పుడే పోలీసు వృత్తికి న్యాయం జరుగుతుందన్నారు. ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, అశోక్‌రెడ్డి అంజిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.17, వంకాయ రూ.28, బెండ రూ.18, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.28, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.36, ఉల్లిగడ్డ రూ.39, గోకరకాయ రూ.23, దోసకాయ రూ.13, సొరకాయ రూ09, పొట్లకాయ రూ.13, చిలుకడ దుంప రూ.50, బీట్‌రూట్ రూ.23, కీర రూ.31, బీన్స్ రూ.35, క్యాప్సికమ్ రూ.50.

ప్రారంభమైన నాటిక పోటీలు

వనస్థలిపురం: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ అండ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని చంద్రకళా వేదికపై నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న నవమ ఆహ్వాన పౌరాణిక పద్యనాటిక పోటీలు గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. మొదటి నాటకంగా కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన భక్త ప్రహ్లాద, రెండవ నాటకంగా ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన బ్రహ్మర్షి విశ్వామిత్ర ఆహుతులను విశేషంగా అలరించాయి. రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ వి.వి.సుబ్బారావు, అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, సత్యనారాయణ, వర్ధని, సీతారామయ్య, సీహెచ్‌వీఆర్‌కే.మూర్తి, హరినాథ్, రోశయ్య చౌదరి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నాగోలు: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..మాన్సురాబాద్, శైలజాపురికాలనీ చెందిన పాతులూరి శ్రీనివాసాచారి(40) రియల్ ఎస్టేట్ చేస్తుంటాడు. భార్య రాధిక, ఓ కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల గొడవల కారణంగా రాధిక తన కొడుకుతో కలిసి పుట్టింట్లో ఉంటోంది. శ్రీనివాసచారి మరో మహిళతో కలిసి శైలజపూరి కాలనీలో ఉంటున్నాడు. శ్రీనివాసాచారికి 2018లో గుండె సమస్య రావడంతో అప్పటి నుంచి మందులు వాడుతున్నాడు. శ్రీనివాసాచారి తల్లి కళావతి అప్పుడప్పుడు వచ్చి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేది. మూడ్రోజుల నుంచి శ్రీనివాసాచారి ఫోన్ ఎత్తడం లేదు. సమీపంలో ఉండే ఓ వ్యక్తి కళావతికి ఫోన్‌చేసి మూడ్రోజులుగా శ్రీనివాసాచారి ఇంట్లో నుంచి దుర్వాసన వస్తోందని తెలపడంతో ఆమె శుక్రవారం పెద్దకుమారుడు నరేంద్రచారితో కలిసి వచ్చి చూడగా శ్రీనివాసాచారి మృతదేహం కుళ్లిపోయి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. తన కుమారుడి మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని కళావతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఐశ్వర్యప్రదం.. వరలక్ష్మీవ్రతం

● ప్రత్యేక పూజలతో కిక్కిరిసిన ఆలయాలు ● అమ్మవారి దర్శనానికి బారులు



శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు నిర్వహించే వరలక్ష్మి వ్రత వేడుకలను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా పరిధుల్లోని అమ్మవారి ఆలయాలను సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



వాసవి అష్టలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ నివాసంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు



వనస్థలిపురం నారాయణ పాఠశాలలో వరలక్ష్మి వ్రతం పూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



అష్టలక్ష్మి దేవాలయంలో ఏర్పాటు చేసిన 6 అడుగుల అఖండ అగరుబత్తి





అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



దిల్‌సుఖ్‌నగర్: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ ముదిరాజ్, విమల కుమారిలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. నగేష్, సాజిద్, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు

నేడు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ శ్రీ సంతోషిమాత, శ్రీ సాయిబాబా మందిరంలో ఈ నెల 17,18,19 తేదీల్లో ఊయలలో పడుకున్న సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎంఎల్.కాంతారెడ్డి తెలిపారు. ఉదయం 8 గం నుండి మ.12 గంటల వరకు, సా.5 గంటల నుండి 8 గంటల వరకు వేద పండితులచే పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు ఉత్సవంలో పాల్గొనాలని కోరారు.

ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్‌లో చోరీకి యత్నం

నాగోలు: ఏటీఎం సెంటర్ పగల కొట్టి అందులో ఉన్న నగదు చోరీకి ప్రయత్నించి ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్ బీఎస్ఎన్ఎల్ కార్యాయంలో సమీపంలోని ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో శుక్రవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తి ఏటీఎంలో ప్రవేశించి ఏటీఎంను పగలగొట్టేందుకు ప్రయత్నించాడు. ఇది పగలకపోవడంతో చోరీకి వచ్చిన వ్యక్తి అక్కడ నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఎస్‌బీఐ సెంట్రల్ సర్వైలెన్స్ మానిటరింగ్ టీమ్ సమాచారం వచ్చింది. శుక్రవారం సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌బీఐ డిప్యూటీ బ్యాంక్ మేనేజర్ సురేష్‌కుమార్ ఏటీఎంను పరిశీలించి అనంతరం ఎల్‌బీనగర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

వనస్థలిపురం: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని నరసింహారావునగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు లెవెల్స్ సరిచూసుకుంటూ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం కమలానగర్ కాలనీలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. రోడ్డు నెం. 2, 7 లో వరదనీటి కాలువ పైప్‌లైన్లలో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో శుభ్రం చేయించారు. కార్పొరేటర్ వెంట జీహెచ్‌ఎంసీ డీఈ దామోదర్, ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, కాలనీల నాయకులు టీవీ.రావు, మల్లేశ్వర్, మదన్‌రెడ్డి ఉన్నారు.

'సింగిరెడ్డి' ఆశయ సాధనకు కృషి చేస్తాం



సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్వర్ణలతారెడ్డి

సైదాబాద్: జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్, దివంగత బీఆర్‌ఎస్ నాయకుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి సేవలు చిరస్మరణీయమని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి అన్నారు. శుక్రవారం సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి 7వ వర్ధంతి పురస్కరించుకొని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. అనంతరం దోభీఘాట్ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న స్వర్ణలతారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సునీల్‌రెడ్డి, సంగీత, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, శ్రవణ్‌కుమార్, ఫైబర్‌టెల్ రాజు, రమేష్, వెంకటేష్, పరమేష్ పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని సమస్యలన్నీ పరిష్కరించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. హరిజనబస్తీ, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజి, శుభోదయ కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆయన వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్యభారతితో కలిసి విస్తరణకు నోచుకోని భూగర్భ డ్రేనేజీ, రహదారులపై పారుతున్న మురుగు, తాగునీటి కలుషితం తదితర సమస్యలను పరిశీలించారు. ఆయా కాలనీల్లో వేధిస్తున్న సమస్యల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఆయన వెంట నాయకులు పాశం శ్రీశైలం, అంజి, బసంత్, నగేష్, కాలనీవాసులు లక్ష్మణ్, జగన్, మైసయ్య ఉన్నారు. పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చైతన్యపురి: ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు సంతోషంగా ప్రయాణించటం ఓర్వలేక ఆడవాళ్లు బస్సులలో కుటుంబాలతో కలిసి డాన్స్ చేసుకోండి అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మతిన్, షరీఫ్, సుజాతరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, యుగేందర్, శ్రీనివాస్, రామకృష్ణ, భాను, రాము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ మేళాకు విశేష స్పందన



ఎగ్జిబిషన్‌లో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ అండ్ సేల్)కు నుంచి విశేష స్పందన లభిస్తోంది. మేళలో దుస్తులు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు వనస్థలిపురం, పరిసర కాలనీల వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

ఎడమ లూప్‌ను ప్రారంభించాలి



లింగోజిగూడ: సాగర్ రింగ్‌రోడ్డులో ఫ్లై ఓవర్‌కు అనుసంధానంగా నిర్మించిన ఎడమ లూప్‌ను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన లూప్‌ను పరిశీలించిన అనంతరం ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎడమ లూప్ కూడా ప్రారంభమైతే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తీరుతాయన్నారు. ఆయన వెంట రోహిత్, నరేందర్, కరుణ్‌కుమార్, ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

పై వంతెనపై పగుళ్లు.. భయం భయంగా రాకపోకలు



ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కరాదని రూ. కోట్ల ఖర్చుతో నిర్మించిన పై వంతెనల్లో నాణ్యత కొరవడి పగుళ్లు వస్తున్నాయి. సాగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో అలేఖ్య టవర్స్ నుంచి ఎల్‌బీనగర్ వైపు వెళ్లే ఎడమ(ఎల్‌హెచ్‌ఎస్) పై వంతెన నిర్మించి కనీసం మూడేళ్లు కూడా కాక ముందే దానిపై పగుళ్లు రావడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతూ రాకపోకలు సాగిస్తున్నారు. పిల్లర్లపై ఏర్పాటు చేసి స్లాబ్‌లపై పలుచోట్ల మీటరు వరకు పగుళ్లు వచ్చాయి. ఈ వంతెన పైనుంచి వెళ్లేటప్పుడు ఒక్కసారిగా కుదుపునకు గురవుతున్నామని పలువురు ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –లింగోజిగూడ

అరగంటకే అతలాకుతలం



ఆగమయ్యనగర్‌కాలనీలో..



మల్లికార్జుననగర్ కమాన్ వద్ద పారుతున్న వరద



నాగోలు సౌత్ ఎండ్‌పార్కుకాలనీ ప్రధాన రోడ్డుపై నిలిచిన నీరు

ఎల్‌బీనగర్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిస్తే చాలు వరద ఏరులై పారడం పరిపాటిగా మారింది. శుక్రవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ చెరువులను తలపించాయి. విజయవాడ జాతీయ రహదారి, చింతలకుంట మల్లికార్జుననగర్ కమాన్ వద్ద భారీగా నీరు చేరింది. నాగోలు డివిజన్ పరిధి సౌత్‌ఎండ్ పార్కుకాలనీ ప్రధాన రోడ్డుపై వరద పారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. –మన్సూరాబాద్



వర్షపు నీటిలో నుంచి రోడ్డు దాటుతున్న కూలీలు